## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 187 శుక్రవారం, ఫిబ్రవరి 7, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# మేలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ



- అమలుకు కార్యాచరణ.. కేబినెట్ కీలక నిర్ణయం
- విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం
- జూలైకి డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి
- విద్యుత్తు చార్జీలు తగ్గించడంపై దృష్టి
- రెవెన్యూ సమస్యలపై ఆర్డీవోకే అప్పీల్ అధికారం
- నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు 900 కోట్లకు మోక్షం
- హాస్టళ్లు, మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం
- జీఎస్‌డీపీ పెంపునకు నియోజకవర్గానికో బృందం

అమరావతి,:ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, వీలైనంత త్వరగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కేబినెట్ భేటీలో నిర్ణయించారు. జూలై నాటికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయడంతో పాటు డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, జనాభా నిర్వహణకు ఉపయోగపడుతుందని చంద్రబాబు అన్నారు. చాలామంది మధ్యతరగతి,

- మిగతా 2వ పేజీలో




## భాషపై ఆర్‌ఎస్‌ఎస్ దాడి

- రాహుల్‌గాంధీ, అఖిలేశ్ ధ్వజం
- యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఆగ్రహం
- జంతర్‌మంతర్ వద్ద డీఎంకే నిరసనకు హాజరు

న్యూఢిల్లీ, చరిత్రను తుడిచిపెట్టేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నిరంతరం ప్రయత్నిస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. నియామక, పదోన్నతులకు సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా నిబంధనలకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారమిక్కడ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసనలో వారిద్దరూ పాల్గొన్నారు. 'ఈ దేశంలోని అన్ని చరిత్రలు, సంస్కృతులు, సంప్రదాయాలను నిర్మూలించడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని కొద్దికాలంగా నేను

- మిగతా 2వ పేజీలో



## అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం

- ప్రభుత్వాన్ని నడుపుతున్న విధానం ఇదే.. కాంగ్రెస్ హయాంలో అన్నీ బుజ్జగింపు నిర్ణయాలే
- అంబేడ్కర్ అంటే కాంగ్రెసకు గౌరవం లేదు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ (అందరితో కలిసి.. అందరి అభివృద్ధి కోసం) సిద్ధాంతమే తమ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. పేదలు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారి సంక్షేమం కోసం సర్కారు పని చేస్తోందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

2లో



# బటన్ నొక్కితే కమీషన్లు రావు

- నాడు మేము బటన్ నొక్కి పేదల ఖాతాల్లో రూ.2.73 లక్షల కోట్లు జమ చేశాం
- ఈ స్థాయిలో పేదల ఖాతాల్లో జమ చేసింది ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే
- మిథున్‌ను ఏదో రకంగా కేసుల్లో ఇరికించాలన్నదే చంద్రబాబు లక్ష్యం
- దుష్ప్రచారం చేస్తే పెట్టుబడులు వస్తాయా?

అమరావతి: 'ఎలాంటి లంచాలకు తావు లేకుండా బటన్ నొక్కి రూ.2.73 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమ చేసింది గత ప్రభుత్వం. ఆ పని ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకుపోతున్నాడు? ఎందుకు బటన్ నొక్కలేక పోతున్నాడు? బటన్ నొక్కితే ఏమీ రాదు కాబట్టి.. కమీషన్లు అందవు కాబట్టి.. అందుకే ఆయన బటన్

- మిగతా 2వ పేజీలో

## ఏదైనా ఉంటే వచ్చి కలవండి..

# డిన్నర్ మీటింగ్‌లు వద్దు

- సీఎల్పీ సమావేశంలో స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- జీ-23 సమావేశాలు పెడితే గులాం నబీ ఆజాద్‌నే క్షమించలేదు
- ఏదైనా ఉంటే రాష్ట్ర నాయకత్వాన్ని కలవండి.. లేదనుకుంటే ఖర్గే దగ్గరికి వెళ్లండి
- ఏడాదిలో ఎన్ని చేసినా ప్రజల్లోకి వెళ్లలేకపోయాం
- సూర్యాపేట, మెదక్‌లో భారీ బహిరంగ సభలు పెడతామని వెల్లడి
- అందరూ సమన్వయంతో పనిచేయాలి: మున్షీ



# రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరిస్తే ఊరుకోం



- ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- యూజీసీ నూతన నిబంధనలు సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
- ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ ధర్మేంద్ర ప్రధాన్, గడ్కరీతో భేటీ



## తలసేమియా బాధితులకు బాసటగా నారా భువనేశ్వరీ

అమరావతి: తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్టు సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి వివరించారు. ప్రముఖ సంగీత

- మిగతా 2వ పేజీలో

## మేలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ

దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు పిల్లలను చదివించలేక ఒకరు లేదా ఇద్దరికే పరిమితమవుతున్నారని, ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వం చదివిస్తుందన్న భరోసా వారికి తల్లికి వందనం ఇస్తుందన్నారు. సంక్షేమ వసతి గృహాలకు, మధ్యాహ్న భోజన పథకానికి ఇస్తున్న బియ్యం నాసిరకంగా ఉందని మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ కేబినెట్‌లో ప్రస్తావించారు. దీన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో నాణ్యమైన బీపీటీ బియ్యాన్ని అందిస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. గతంలో ఆర్డీవో స్థాయిలోనే అప్పీల్ చేసుకునే అధికారం ఉండేదని, వైసీపీ హయాంలో ఆర్డీవోను పక్కన పెట్టి డీఆర్వోకు ఆ బాధ్యతలు అప్పగించారని, డీఆర్వోలపై పనిఒత్తిడి కారణంగా రెవెన్యూ ఫైళ్లు భారీగా పేరుకుపోతున్నాయని అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరి ఆర్డీవోకే అప్పీల్ చేసుకునే అధికారాన్ని కట్టబెట్టాలని నిర్ణయించారు.

## బటన్ నొక్కితే కమీషన్లు రావు

నొక్కలేకపోతున్నాడు' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు అత్యంత పారదర్శకంగా జరిగినా, అక్రమాలు జరిగినట్లు సృష్టించి.. దానితో ఎలాంటి సంబంధం లేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ పక్ష నాయకుడు ఎంపీ మిథున్‌రెడ్డిని సీఎం చంద్రబాబు ఏదో రకంగా కేసులో ఇరికించాలని చూస్తున్నారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వ హయాంలో వాల్యూమ్స్ తగ్గాయి.. రేట్లు షాక్ కొట్టేలా ట్యాక్స్‌లు పెంచాం. ఇందుకు కమీషన్లు ఇస్తారా? లేక వాల్యూమ్స్ పెంచి, రేట్లు పెంచారు కాబట్టి చంద్రబాబుకు కమీషన్లు ఇచ్చారా? చంద్రబాబుకు కమీషన్లు ఇచ్చారని ఈనాడు రాస్తుందా?' అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. పెట్టుబడులు రావాలంటే.. రాష్ట్రం కోసం గొప్పగా చెప్పడం మొదలు పెట్టాలి. నువ్వంతట నువ్వే రాష్ట్రంలో లేని పరిస్థితులు ఉన్నట్టుగా, నెగిటివ్‌గా చెప్పడం మొదలు పెడితే ఏ విధంగా కాన్ఫిడెన్స్ ఇస్తావ్? దావోస్ నుంచి నీతి ఆయోగ్ దాకా చంద్రబాబు స్టేట్‌మెంట్లు చూడండి. రాష్ట్రంలో లేని పరిస్థితులు ఉన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా చంద్రబాబు ఏ చర్యలు తీసుకుంటున్నారు? జిందాల్ వంటి సంస్థలు వస్తుంటే వాళ్లపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి పంపించేశాడు. వాళ్లు పది మందికి చెప్పరా? జిందాల్ లాంటి వాళ్లకే ఈ పరిస్థితి ఉంటే.. మిగిలిన వాళ్లెందుకు వస్తారు? ఇలాంటప్పుడు ఏ పరిశ్రమైనా ఎందుకు వస్తుంది? అసెంబ్లీ సమావేశాలు మేం ఎందుకు బహిష్కరిస్తున్నామనే దానికి స్పీకర్‌ను అడిగితే బాగుంటుంది. అందుకే మీడియా ద్వారా ప్రజల గొంతుక విన్పిస్తున్నాం. సూపర్ సిక్స్‌లు లేవు.. సూపర్ సెవన్‌లు లేవు.. చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలు. వైఎస్సార్‌సీపీ-2 పాలన కార్యకర్తలకు భరోసాగా ఉంటుందని కచ్చితంగా చెప్పగలుగుతాను. రాజకీయాల్లో ఉన్నప్పుడు విశ్వసనీయత, వ్యక్తిత్వం ప్రధానం. కష్టకాలం ఎల్లకాలం ఉండదు. ఓపిక ఉండాలి. జిల్లాల పర్యటనకు ఇంకా సమయం ఉంది.

## భాషపై ఆర్ఎస్ఎస్ దాడి

చెబుతూ వస్తున్నాను. రాజ్యాంగంపై వారు దాడిచేస్తున్నారు. దేశం మీద ఒకటే చరిత్ర, ఒకటే సంప్రదాయం, ఒకే భాష, ఆలోచనను రుద్దాలని అనుకుంటున్నారు. తమ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి విద్యావ్యవస్థ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. తమిళ ప్రజలకు నిర్దిష్ట చరిత్ర, భాష, సంప్రదాయాలు ఉన్నాయి. పోరాటాల చరిత్ర కూడా ఉంది. యూజీసీ నిబంధనలు మార్చడం ద్వారా ఆర్ఎస్ఎస్ తన ఆధిపత్యాన్ని రుద్దాలనుకోవడం.. వారిని, ఇతర రాష్ట్రాలను అవమానించడమే' అని అన్నారు. జాతీయ విద్యావిధానాని(ఎన్ఈపీ)కి తాను వ్యతిరేకమని అఖిలేశ్ స్పష్టంచేశారు. రాష్ట్రప్రభుత్వాల అధికారాలన్నీ లాక్కోవాలని మోదీ ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. కాగా, ప్రగతిశీల విద్యానిబంధనలను ప్రతిపక్షాలు వక్రీకరించి.. లేనిపోని ము ప్పును ఊహిస్తున్నాయని కేంద్ర విద్యామం త్రి ధర్మేంద్ర ప్రధాన్ విమర్శించారు. యూజీసీ ముసాయిదా నిబంధనలు,హద్దులను విస్తృతం చేయడానికే తప్ప కుదించడానికి కాదన్నారు.

# అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తూ మోదీ గురువారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భం గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెసపై విమర్శలు కురిపించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయి. కొందరికి మాత్రమే ఇవ్వటం.. మిగిలినవారికి నిరాకరించటం అనే విధంగా పాలన నడిచింది. 2014 తర్వాత ఈ పద్ధ తి మారింది. బుజ్జగింపు విధానాల మీద కాకుండా.. అందరి సంతృప్తే లక్ష్యంగా పాలన మొదలైంది. వనరులను సమర్థంగా ఉపయోగించుకోవటం, ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా అందరికీ పథకాలను చేరువ చేయటంపైనే దృష్టి పెట్టాం. ఈ విధంగా ప్రతీ స్థాయిలో సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ విధానాన్ని అమలుపరిచాం. దాని ఫలితాలు ప్రస్తుతం చూస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం' అని మోదీ తెలిపారు.

**ఓబీసీ ఎంపీల డిమాండ్‌ను పట్టించుకోలేదు**

ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పార్టీలకు అతీతంగా ఓబీసీ ఎంపీలు 3 దశాబ్దాలపాటు డిమాండ్



చేసినా.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అంగీకరించలేదని ప్రధాని గుర్తు చేశారు. కానీ, తాము ఓబీసీ కమిషన్‌ను ఏరాటు చేయటమేగాక రాజ్యాంగబద్ధతను కల్పించామన్నారు. దేశంలో రిజర్వేషన్ సమస్య ఎప్పుడు ముందుకొచ్చినా సమాజంలో అశాంతికి కారణమయ్యేదని, కానీ, తాము ఎవరి కోటానూ తగ్గించకుండా ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వర్గాలకు 10% రిజర్వేషన్ కల్పించామని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజికవర్గాలు కూడా స్వాగతించాయని మోదీ చెప్పారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ గౌరవించలేదని, వారి పాలనలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని, ఇప్పుడు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో జైభీం అని నినదిస్తోందన్నారు.

**మజ్రూ సుల్తాన్‌పురిని అరెస్టు చేయించారు**

ఎమర్జెన్సీకి అనుకూలంగా మాట్లాడనందుకు బాలీవుడ్ హీరో దేవానంద్ సినిమాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దూరదర్శన్‌లో ప్రదర్శించకుండా నిషేధించిందని, గాయకుడు కిశోర్‌కుమార్ పాటలపైనా ఇలాగే ఆంక్షలు విధించిందని మోదీ పేర్కొన్నారు. నిరసనల్లో పాల్గొన్నందుకు ప్రముఖ కవి మజ్రూ సుల్తాన్‌పురి, నటుడు బల్‌రాజ్ సాహ్నిలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని తెలిపారు.

# ఏదైనా ఉంటే వచ్చి కలవండి.. డిన్నర్ మీటింగ్‌లు

హైదరాబాద్: "ఏ స్థాయి నాయకుడైనా పార్టీ లైన్‌లో ఉండాల్సిందే. గీత దాటితే కఠిన చర్యలు తప్పవు. డిన్నర్ మీటింగ్‌ల పేరుతో ఎమ్మెల్యేలు ఎలాంటి ప్రత్యేక సమావేశాలు పెట్టుకోవద్దు. గతంలో గులాం నబీ ఆజాద్ వంటి 23 మంది కీలక నేతలు జీ%-%23 పేరుతో ప్రత్యేకంగా సమావేశమైతే పార్టీ క్షమించలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు.."అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్టు తెలిసింది. ఏదైనా ఉంటే తనను, పార్టీ సీనియర్ నేతలను కలవాలని.. అవసరమైతే పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దగ్గరికి వెళ్లాలని, డిన్నర్ మీటింగ్‌ల వంటివాటికి కాదని పేర్కొన్నట్టు సమాచారం. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్‌ఆర్‌డీ)లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. సుమారు ఐదుగంటల పాటు కొనసాగిన ఈ సమావేశంలో సీఎంతోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఎమ్మెల్యేల ప్రత్యేక సమావేశాలు తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కోసం అందరం కలసికట్టుగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. "నేను ఫ్రెండ్లీ సీఎంను.. నా దగ్గరకు ఎమ్మెల్యేలు ఎప్పుడైనా రావచ్చు. సాధ్యమైనంత వరకు చేసి పెడతా. సాధ్యం కాని పనులు చేయలేం. కొందరు మా దగ్గరకు వచ్చి పనులు కాకపోతే.. మళ్లీ మీతో కలసి వస్తున్నారు. అలాంటప్పుడు పనులు చేయలేదని బాధపడాల్సిన అవసరం లేదు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు క్యారెక్టర్ కాపాడుకోవాలి. పైరవీలు చేసి ప్రజల్లో, అధికారుల్లో చులకన కావద్దు. తొలిసారి గెలిచినవారు రెండోసారి గెలవడం చాలా కష్టం. మన పనితీరే రెండోసారి గెలిపిస్తుంది. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.." అని పేర్కొన్నట్టు తెలిసింది.

**డిన్నర్ మీటింగ్‌లు వద్దు..**

ఎమ్మెల్యేలు మామూలుగానే భోజనం చేయాలని డిన్నర్‌కు కలిసి ఉండవచ్చని, కానీ ప్రత్యర్థులు ఈ విషయాన్ని చిలువలు పలువలుగా ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ పేర్కొన్నట్టు సమాచారం. "మన గురించి మాట్లాడుకునే ఆస్కారం ఎదుటివారికి ఇవ్వొద్దు. జీ%-%23 పేరుతో గులాం నబీ ఆజాద్ వంటి వారు మీటింగ్‌లు పెడితేనే పార్టీ సహించలేదు. ఇంకోసారి ఇలాంటి డిన్నర్ మీటింగులు పెట్టుకోకపోవడమే మంచిది. నేను పని చేయలేదని ఎవరైనా సీరియస్‌గా భావిస్తే నేరుగా ఏఐసీసీ దగ్గరికి వెళ్లొచ్చు, చెప్పొచ్చు. అవసరమైతే ఖర్గే అపాయింట్‌మెంట్ నేనే ఇప్పిస్తా.." అని సూచించినట్టు తెలిసింది. మహిళలకు ఉచిత ప్రయాణం నుంచి ఉద్యోగాల భర్తీ వరకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని, కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని.. అయినా ప్రజల్లోకి పూర్తిస్థాయిలో వెళ్లలేకపోయామని సీఎం రేవంత్ వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు ఈ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందరం ఒక లైన్ మీద ఉండి పనిచేయాలని స్పష్టం చేసినట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలకు పది, పదిహేను రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చని, కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని.. అప్పటివరకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయనిగానీ, షెడ్యూల్ గురించిగానీ ఎవరూ మాట్లాడవద్దని సూచించినట్టు తెలిసింది.








## రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరిస్తే ఊరుకోం

న్యూఢిల్లీ,: ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు.

రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

# ఈనెల 10న ఇంద్రపార్క్ దగ్గర నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయండి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపు**





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని,అన్ని వర్గాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని ఈ నెల 10న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా లో వ్యవసాయ కూలీలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, కార్మికులు, కర్షకులు, వృత్తిదారులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.గురువారం రోజున భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో వ్యవసాయ కూలీల స్థితిగతులను అధ్యయనం చేస్తూ,సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తు పథకాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తుందని విమర్శించారు.మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించవలసిన గ్రామీణ ఉపాధి చట్టానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారణమని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి,సామాజిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను పరిశీలిస్తే సంపన్నుల కోసమే అన్నట్టుగా ఉంది తప్ప పేదలకు ఓరగపెట్టింది ఏమీ లేదని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు,వ్యవసాయ కార్మికులు,అసంఘటిత కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, ఓబీసీలకు, మహిళలకు తగిన నిధులు కేటాయిస్తే వారు అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని దానిని బిజెపి విస్మరించి బడా పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు నిధులు కేటాయిస్తూ ఊడిగం చేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారని అందులో భాగంగానే ఈ నెల 10న వేలాది మందితో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మండల నాయకులు కే.ఆంద్రయ్య ,కే.నర్సింహ,కే. స్వామి,కే. పెద్దమ్మ, కే.సునంద ,కే.మైసమ్మ,పి.రేణుక,ఎన్.లక్ష్మమ్మ,కే.చంద్రమ్మ,వై.సావిత్రి,ఎన్.సంతోషా పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఉద్యమకారులకే టికెట్లు కేటాయించాలి.

**చిన్నగూడూరు జెడ్పిటిసిగా కమ్మగానికే అవకాశం ఇవ్వాలి.**

**డీసీసీ అధ్యక్షుడు భరత్ చాంద్రారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు.**

**సానుకూలంగా స్పందించిన భరత్ చంద్రారెడ్డి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6

మహబూబాబాద్ పట్టణ పరిధిలో .డిసిసి కార్యాలయం,తెలంగాణ ఉద్యమకారుడు కమ్మగాని కృష్ణమూర్తికి చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారులు డిసిసి అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన భరత్ బాబు తప్పకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యమనేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఉద్యమకారులకు గుర్తింపు లభించిందన్నారు. నాడు ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే మేము జైళ్ళు, పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగామని వాపోయారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆశీస్సులతో ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్థికంగా, శారీరకంగానే కాకుండా విలువైన సమయాన్ని కోల్పోయి లాఠీ దెబ్బలు తిన్న కమ్మగాని కృష్ణమూర్తికి చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించడంలో న్యాయముందన్నారు. ఉద్యమంలో నమోదైన కేసుల మూలంగా ఉన్నత చదువులు చదివినా కూడా ఉద్యోగం రాక ప్రైవేటు పాఠశాల నిర్వహించుకుంటు న్నాడన్నారు. తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా జిల్లా ఉద్యమంలోనూ పాల్గొని ఎన్నో సమాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత కామ్మగానీదని ప్రశంసించారు. చిన్నగూడూరు లోని జయ్యారం గ్రామానికి చెందిన కమ్మగాని నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎన్నో పోరాటాలు చేసారన్నారు. తన పాఠశాలలో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్నారని అభినందించారు. నాటి ఉద్యమ జేఏసీలో భాగస్వామిగా తెలంగాణ కోసం తపించిన వీరకిశోరం కమ్మగాని యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ డా. రాంచంద్రు నాయక్, డా. మురళీ నాయక్ గెలుపులో కీలక భూమిక పోషించాడన్నారు. పార్టీలో కార్యకర్తకు ఏకష్టమొచ్చినా నేనున్నానంటూ తనస్థాయిలో సహాయం చేస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన నిబద్ధతగల నాయకుదన్నారు. కమ్మగానీలాంటి ఉద్యమకారులకు కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుందనే పూర్తి విశ్వాసం తమకుందన్నారు.ఈసందర్భంగా కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం దారపోసిన నాలాంటి ఉద్యమకారు లకు రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు. నాకు తప్పకుండా చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించి ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా ఈకార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు నారాయణ్ సింగ్, సోమారపు వీరస్వామి, గుంజె హన్మంతు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నీరుటి లక్ష్మి నారాయణ, గంద్రాతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ మృతి కి కారకులైన బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లైసెన్స్ రద్దు చేయాలి.

**ఇంజక్షన్ వికటించి మృతి చెందిన బాలుడికి బాలాజీ నర్సింగ్ హోమ్ పూర్తి బాధ్యత వహించాలి..**

**సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.**

**సిద్ధార్థ మరణం కి కారకులైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.**

**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6

మహబూబాబాద్ జిల్లాలోసిద్ధార్థ మృతికి కారకులైన బాలాజీ నర్సింగ్ హోమ్, సరస్వతి హాస్పిటల్ లైసెన్లను రద్దు చేయాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొర్రుర్రు పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లో ఇంజక్షన్ వికటించి తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలుడు సిద్ధూకు ఎక్కువ డోసు ఇవ్వడంతో బాలుడు సిద్దు మరణించాడు. సిద్ధార్థ మరణానికి కారపులైన బాలాజీ నర్సింగ్ హోమ్ సరస్వతి హాస్పిటల్ లైసెన్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని కంఠయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు సిద్ధార్థ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. జ్వరంతో బాధపడుతున్న సిద్ధార్థ ని చికిత్స నిమిత్తం తల్లి పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ కీ తీసుకొని రావడంతో డాక్టర్లు పరిశీలించి పరీక్షలు నిర్వహించి ఎక్కడోస్ ఇంజక్షన్ ఇచ్చారు. దాంతో క్షణాలలో మృతి చెందినట్లు తెలిపారని డాక్టర్ ఎక్కువ డోసు ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు శ్వాస ఆడక మృతి చెందినట్లు తెలిపారు. పెద్దలకు వేసే ఇంజక్షన్ డోసు ఎక్కువ ఇవ్వడంతో బాలుడు సిద్ధార్థ మృతి చెందారు. సిద్ధార్థ కి ఇంజక్షన్ ఇచ్చి వారి మృతికి కారకులైన హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి లైసెన్ ను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో బాలాజీ నర్సింగ్ హోమ్ సరస్వతి హాస్పటల్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, వినేష్, ప్రకాష్, కృష్ణ, ప్రమోద్, వంశీ, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై రాథోడ్ తానాజీ దినకర్మ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6 ఉట్నూరు మండలానికి చెందిన రాథోడ్ తానాజీ జన్నారం మండలంలో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం మండలంలోని ఆయన నివాసంలో ఆయన దినకర్మ నిర్వహించారు. ఈ దినకర్మకు లంబాడా జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు నేతవత్ రాందాస్ నాయక్ టి.టి. ఎఫ్. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాథోడ్ గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాదవ్ రామ్ కిషన్ నాయక్ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు జాదవ్ వెంకట్రావు. దినేష్ చవాన్ జాదవ్ రవి నాయక్. జాదవ్. సజన్ లాల్. లావుడియా పరుశురాం. జాదవ్ పరుశురాం బానోత్ మోహన్. వివిధ గ్రామ లనుండి వచ్చినగ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల సమస్యలను పరిష్కరిస్తాం : అత్రం సుగుణ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6 కవ్వాల్ టైగర్ జోనులో నిర్వహిస్తున్న ఆదివాసీల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. గురువారం మండలంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో ఓరుగల్లు వన్యప్రాణుల సంఘం నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలను ప్రజల వద్దకు అందేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## డాక్టర్ చుక్క శ్రీచరన్ మృతి కుటుంబానికి తిరని లోటు

## సంగీత దర్శకులు.......హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6 మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో మున్సిపాలిటీ శనిగపురం 9వ వార్డుకు చెందిన సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్ గారి కుమారుడు డాక్టర్ చుక్క శ్రీచరన్ హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధై ర్యాన్ని ఇచ్చారు.అనంతరం శ్రీచరన్ చిత్ర పాటనికి పువ్వులు వేసి వారి ఆత్మకు శాంతి కలగా లని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సినిమా సంగీత దర్శకులు బొంబాయి బోలె.రవి.మహిమదన్.కళ్యాణ్ కళాకారులు.మల్లేష్.బండ వెంకన్న. టీచర్ జలగం వీరస్వామి. గొర్రె చిట్టిబాబు. శాంతాన్.రామరాజు.అంబరీష. నాసర్.గెలార్డ్ టైలర్ పాషాలు కలిశారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో

## చింతగూడ గ్రామ వాసి మేకల అక్షయ్ కుమార్

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

ఈనెల 27వ తేదీన మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగనున్న ఎన్నికలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ పోటీ చేస్తున్నారు. ఈమేరకు గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి గారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో అక్షయ్ కుమార్ వెంట తన మద్దతుదారులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, జాడి భూమేష్ నేత, కల్వల సాయితేజ పాల్గొన్నారు.





## బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలో చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన సోమరం వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది.గురువారం రోజున స్థానిక నాయకులతో కలిసి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో రూ.5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదే గ్రామానికి చెందిన కొమురె శ్రీకాంత్ సహకారంతో రూ.5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,బిఆర్ఎస్ నాయకులు సోమరం శంకర్,కొమురె శ్రీకాంత్,సోమరం చంద్రయ్య,సోమరం స్వామి,ఎరసాని వైకుంఠం,కుమార్,మల్లయ్య,అశోక్ తదితరులు ఉన్నారు.



## వలిగొండ ... భద్రాచలం జాతీయ రహదారి అలైన్ మెంట్

## మార్చాలి అంటూ మహబూబబాద్ జిల్లా సాలార్ తండా లో ధర్నా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సాలార్ తండా రోడ్డుపై బతాయించిన రైతులుజీవనోపాధి పొందుతున్న పంటపొలాల్లో నుంచి వెళ్తున్న వలిగొండ ... భద్రాచలం జాతీయ రహదారి అలైన్ మెంట్ మార్చాలంటూ సర్వే అధికారులను అడ్డుకొని... రహదారి పై భూ నిర్వాసిత గిరిజన రైతులురాస్తారోకో నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సాలార్ తండాలో చోటు చేసుకుంది.గిరిజన రైతులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జాతీయ రహదారి నిర్మాణానికి రెవిన్యూ అధికారులు పోలీసు బలగాలతో సర్వే చేసేందుకు సాలార్ తండాకు రాగా విషయం తెలుసుకున్న గిరిజన రైతులు అక్కడికి చేరుకొని బలవంతంగా మా భూములు లాక్కోవద్దంటూ సర్వే ను అడ్డుకొని రహదారి పై రాస్తారోకో తో ఆందోళన చేపట్టారు.దీంతో రహదారి పై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. మూడు గంటల పాటు సర్వే నిర్వహించే అధికారులు వేచిచూశారు.ఈ సందర్భంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ.... తమ జీవనాధారమైన భూములను బలవంతంగా ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. మా భూములను వదులుకునే ప్రసక్తి లేదని... గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం జాతీయ రహదారి నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి ఈ జాతీయ రహదారి అలైన్మెంట్ మార్చాలని గిరిజన రైతులు కోరారు. బైట్స్జి01. సుభాషిణి....గిరిజన మహిళా రైతు...02 కళ్యాణ్...గిరిజ రైతు....

# బిజెపి కేంద్ర పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చెయ్యాలి.

**సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది..**

**యు పీ పీ ఎస్సీ తో పాటు ఐఏఎస్, ఐపీఎస్ లలో ఎస్ సి వర్గీకరణ ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలిలి.**

**ఎన్ఎస్ఎఫ్ డిసి మంజూరు చేస్తున్న . మాదిగల పారిశ్రామిక రంగాల్లో రుణాలు ఇవ్వాలి..**

**మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారము ప్రభుత్వంలో పదవుల కేటాయించాలి.**

**పులిగిల్ల బాలయ్యతెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ**



యాదాద్రిభువనగిరి జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ఐదు వేల సంవత్సరాల క్రితం భారతదేశాన్ని నిర్మించడంలో మాదిగ జాతి ఎంతో కృషి చేసిందని, అయితే విదేశాల నుండిపి భారతదేశానికి వలస వచ్చిన బ్రాహ్మణ జాతి అంటరానితనం పేరుతో మోసం చేయడమే గాక సింధు నాగరికత కోల్పోయిన కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కల్పించడం హక్కుల ప్రకారం సుప్రీం తీర్పుతో సామాజిక స్పృహ తో ముందుకు సాగిపోతున్నామని అన్నారు.ఈ నేపథ్యంలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల చారిత్రాత్మక తీర్పు మేరకుపి ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని, అదేవిధంగా పార్లమెంట్లో బిల్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగిల్ల బాలయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్, ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడమే గాక అసెంబ్లీలో బిల్లు మంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన కొని యాడారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చారిత్రాత్మక సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సి ఏబిసిడి వర్గీకరణను ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు, కేంద్ర పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో కోరారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించబడుతున్న యూపీపీఎస్సీలో జరిగే నియామకాలలో వర్గీకరణ ఆధారంగా నియామకాలు జరగాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేగాక మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారము రాజకీయపి పదవులు కేటాయించాలని ఆయన అధిష్టానంతో కోరారు. మాదిగలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న పారిశ్రామిక రుణాలలో ప్రాముఖ్యత క్రమంలోమాదిగలకు మంజూరు చేయాలని, అదేవిధంగా విద్య ఉపాధి రంగాలలో కాకుండా, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని పులిగిల్ల బాలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విజ్ఞప్తి చేస్తున్నారు.మాదిగ జాతి లక్ష్యాలను సాధించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో కమిటీలను ఏర్పాటు చేయడమే గాక, తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని, మహిళా న్యాయ పారిశ్రామిక విభాగాలలో అధికారిక కమిటీలను వేయనున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ దప్పు వీరస్వామి, బిచ్చల మైసయ్య, నరి కడప విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు1. అల్ ఇండియా సర్వీస్ లు అయినా ఐఏఎస్ ఐపిఎస్ ఐఆరెస్ లలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం. 2. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం3. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం. 4. దేశంలో అన్ని రాష్ట్రాలలో మరియు కేంద్ర పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ అమలు కోసం 5. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ ఎస్ ఎఫ్ డిసి మరియు పారిశ్రామిక రుణాలలో వర్గీకరణ అమలు కోసం టై6. మాదిగలు కేవలం విద్య ఉద్యోగం రంగాలలోని కాకుండా ..వ్యాపారం పారిశ్రామిక రంగంలో అంటే పరిశ్రమలు పెట్టాలి, హోటల్ లు పెట్టాలి, లాడ్జిలు పెట్టాలి, మెడికల్ ఇంజనీరింగ్ డిగ్రీ ఇంటర్ పాఠశాలలు పెట్టాలి. కాంట్రాక్టర్స్ అవ్వాలి, బ్యాంకులు పెట్టాలి. 7. సినిమా రంగంలో కూడా మాదిగలు ఎదగాలి, నటులుగా దర్శకులుగా నిర్మాతలుగా ఎదగాలి 8. అంతే కాకుండా ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృది కార్యక్రమాలు లలో మాదిగలను చైతన్యం చేయడం వాటిని అందుకొనేలాగా కృషి చేయడం 9. మాదిగలకు రాజకీయ ప్రభుత్వ పదవులలో జనాభా నిష్పత్తి ప్రకారం వాటాకోటం పోరాటం 10. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ అనుబంధంగా ...మహిళా న్యాయ, మీడియా, విద్యార్థి, పారిశ్రామిక, సినిమా ఇలా అనేక విభాగాలు ఏర్పాటు చేసాము. 11. ఈ క్రమంలో మగధ టీవీ ని ఏర్పాటు చేశాం.12. అంతే కాకుండా కొన్ని టైం బాండ్ కార్యక్రమాలు కూడా తీసుకున్నాము .13. అవి ఏంటంటే :: 2030 నాటికీ తెలుగు రాష్ట్రాలలో 50 మంది మాదిగలను ఐఏఎస్ ఐపిఎస్ లుగా తయారు చేయాలి 10000 మంది మాదిగలను పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలి 14. ఇదే సమయంలో వర్గీకరణ అడ్డుపెట్టుకొని ....పార్లమెంటులో చట్టం చేయించకుండా ...కోర్టులో కేసు వేయకుండా .30 సంవత్సరాలుగా మాదిగలను పలు రాజకీయ పార్టీలకు తార్చుతున్న సంస్థల పట్ల వ్యక్తుల పట్ల జాగరూకతతో ఉండేలా జాతిని చైతన్యం చెయ్యడం 15. చివరిగా .5000 క్రితం ఈ దేశాన్ని నిర్మించిన మాదిగలం ..విదేశీ ఆర్య బ్రాహ్మణ చేతిలో మోసపూరితంగా కోల్పోయిన ..మన సింధు రాజ్యం / మగధరాజ్యం తిరిగి పొందటానికి బాటలు వేయడం. మా లక్ష్యాల సాధన కోసం.. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో రాష్ట్ర కమిటీలు వేసాము. తెలంగాణలో అన్ని జిల్లాల కమిటీలు వేసాము. ఆంధ్రప్రదేశ్ లో సగం జిల్లా కమిటీలు వేసాము. అలాగే అనుబంధ విభాగాలు అయిన. మహిళా న్యాయ పారిశ్రామిక సినిమా విభాగాల అధ్యక్షులు ఎంపిక చేశాం. అని తెలిపారు.

# ఏఐటీయూసీ అనుబంధ హమాలీ కార్మికుల సమ్మె రెండో రోజు చేరుకుంది సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించాలని చూస్తున్న యజమాని

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6మహాబూబబాద్ పట్టణ పరిధిలోఏఐటీయూసీ అనుబంధ హమాలీ కార్మికుల సమ్మె రెండవ రోజు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ హమాలి మేస్త్రి చుంచు ముత్యాలు మాట్లాడుతూ. గిల్డా మోడ్రన్ దాల్ ఆయిల్ మిల్లు స్థాపించినప్పటి నుండి మిల్లులో హమాలి కార్మికులుగా పనిచేస్తున్నటువంటి హమాలీలకు యాజమాన్యం అన్నవాయితీగా దీపావళికిస్తున్నటువంటి బోనస్ డబ్బులను ఇచ్చుకుంటూ వచ్చేవారన్నారు కానీ గత సంవత్సరం ఇవ్వను లేబర్ అధికారులను సంప్రదించమని యజమాని అనగా లేబర్ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చిన సందర్భంగా అప్పుడున్నటువంటి అధికారి తక్షణమే బోనస్ డబ్బులిప్పించడం జరిగింది ఈసారి దీపావళికి కూడా మహబూబాబాద్ పట్టణంలో ఉన్నటువంటి అన్ని మిల్లు యజమానులు ప్రతి మిల్లులో పనిచేస్తున్నటువంటి కార్మికులకు బోనస్ డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు మా యొక్క బోనస్ డబ్బులు అడగగా ఈసారి కూడా ఇవ్వకుండా లేబర్ ఆఫీస్ లో చెప్పుకోమని అన్నారు లేబర్ ఆఫీసులో పలు దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా అధికారి యజమానిని రమ్మని పిలిచినా కానీ స్పందించకపోవడంతో ఒకటో తారీకు కల్లా మా యొక్క దీపావళి బోనసులు ఇవ్వకుంటే ఐదో తారీకు నుండి మేము సమ్మె చేస్తామని తెలిపిన కూడా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో సమ్మె బాట చేపట్టామన్నారు



సామరసంగ సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల పట్ల యజమాని దురుసుగా ప్రవర్తించడం తోపాటు కొంతమంది అధికారుల తోటి భయపెట్టే ప్రయత్నాలు చేయడం సరైనది కాదన్నారు మా యొక్క బోనస్ ల విషయంలో సంబంధిత అధికారులు స్పందించి బోనస్ యాక్ట్ ప్రకారం అమాలి కార్మికులకు బోనస్ డబ్బులు ఇప్పించాలన్నారు ఇట్టి విషయంపై యజమాని యజమాని తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు..... ............కార్యక్రమంలో .. కర్పూరపు రామ్మూర్తి. చెక్కల సోమయ్య. ఈసం రామ్మూర్తి.. దేవేందర్. పి నారాయణ. జలగం ప్రవీణ్. రమేష్. నరసింహ. పాల్గొన్నారు

# బాలికలు చదువుతోపాటు క్రీడా,సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి,స్వయం రక్షణలో ముందుండాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం-25, సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు.జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ..బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశానిర్దేశం చేస్తూ బావిభారత పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండ నిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలోఅవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచారాలు, భ్రూణ హత్యలు,బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్ములించి, బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.విద్యతోపాటు సామాజిక అంశాలు, క్రీడలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణ పై ప్రభుత్వం అనేక కార్యక్రమాలు పథకాలు నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమాల్లో బాలికలు ముందుండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్పర్సన్ జి. నాగవాణి, డిఇఓ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, సి డబ్ల్యూ సి మెంబర్స్ దేవిడ్, అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ ధనమ్మ, తదితరులు జాతీయ బాలిక దినోత్సవం గురించి మాట్లాడారు, అంతకుముందు బాలికలు మహిళా బాలికా సంరక్షణ పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు,వివిధ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించారు,ఈ కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్, (టీజీ జే ఏ ఎల్ -475) క్యాలెండర్ ఆవిష్కరించిన డి ఈ ఓ సి హెచ్ మదర్ గౌడ్..

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6



మహబూబాబాద్,జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 నూతన క్యాలెండర్ ను జిల్లా ఇంటర్ విద్యాధికారి, సిహెచ్ మదార్ గౌడ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే సంవత్సర పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణత శాతము సాధించాలని దానికి ప్రతి ఒక్క కళాశాల సిబ్బంది కృషి చేయాలని కోరారు....ఈ సందర్భంగా టీజీ జెఎల్-475 జిల్లా అధ్యక్షులు వేముల రవీందర్ మాట్లాడుతూ వచ్చే సంవత్సర పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సదానందం, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాస్, టి జీ జే ఏ ఎల్ -475 రాష్ట్ర కౌన్సిలర్, డాక్టర్ యు శ్రీనివాస్... మహిళా కార్యదర్శి సుశీల, సభ్యులు, బి శ్రీనివాస్, శ్రీమతి,ఆండాలు, భార్గవి.. తదితరులు పాల్గొని విజయవంతం చేశారు



# అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.06)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ బహిరంగ సభలో రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు అసభ్యకరమైన పథజాలముతో దూషిస్తూ తప్పుడు ఆరోపణలు చేసినటువంటి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తండ్రి బాలయ్య,రెడ్డి కులాన్ని బూతు మాటలు తిడుతూ రెడ్డి ప్రజలను కించపరుస్తూ అవహేళన చేసి అసభ్యకర పదజాలంతో రెడ్డిల మనోభావాలను దెబ్బతీయడం జరిగింది.తన ఆవేశ ప్రసంగం వల్ల తెలంగాణ రాష్ట్రంలో మరియు ప్రపంచ దేశాలలో ఉన్న రెడ్డి సామాజిక ప్రజలు ఒక్కసారిగా మానసికంగా ఆందోళనకు గురయ్యారు.రెడ్డి కులాన్ని దూషించడమే కాకుండా ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కుల మతాల మధ్య చిచ్చు పెట్టి శాంతి భద్రతలు,మతకల్లాలు సృష్టించే విధంగా ప్రస్తావిస్తున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్ట జనార్ధన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గడీల సంజీవ రెడ్డి,కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,కోశాధికారి ఆల్వా జైపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు గడిల రామచంద్ర రెడ్డి,దొంతూరు పురుషోత్తం రెడ్డి,బొక్క సంజీవరెడ్డి మరియు సింగిరెడ్డి రాంరెడ్డి,రేసు లక్ష్మ రెడ్డి,కొంతం రాంరెడ్డి రెడ్డి,కొంతం అంజి రెడ్డి,కొమ్మిడి రాజేశ్వర్ రెడ్డి,కందకట్ల మాధవ్ రెడ్డి,బొక్క సత్తి రెడ్డి,బొక్క మధుసూధర్ రెడ్డి,బొక్క సుదర్శన్ రెడ్డి,కొమ్మిడి రాంరెడ్డి,చందుపట్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రియతమా నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తన్నీరు మల్లికార్జున రావు గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు



జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తల్లి తన్నీరు మల్లికార్జున రావు గారు మాట్లాడు తూకుల గణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం రాహుల్ గాంధీ గారు ఎన్నికల ముందు వచ్చిన హామీలను ఆచరణను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని భవిష్యత్తులో రాష్ట్ర వనరులను సంపదలను కుల గణన తప్పే ప్రకారం అందించవచ్చునని మరియు రాజకీయ ఆర్థిక ఉద్యోగ అవకాశాలు ఈ కుల గుణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ బీసీ కమిటీ బీసీ కమిటీ అధ్యక్షులు పుష్పాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది తెలంగాణ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా బీసీల కుల జనన నిర్వహించి అసెంబ్లీలో కుల గణన జాబితాను ప్రజల గురించి ప్రక్రియలో కీలకపాత్ర నెల మాద ఉత్తంకుమార్ రెడ్డి గారు చేసిన దూషి అభినందనీయమని మనందరికీ మరియు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అందరికీ గర్వకారణం స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు అభివృద్ధి ప్రదాత మన స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు చేసిన కృషి అభినందనీయమని మనం అందరికీ మరియు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాల అందరికీ గర్వకారణం అని అన్నారు బిసి కుల గణన ప్రక్రియను ఉద్యమంలో చేసినందుకు మన ప్రియతమ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధినేత భావితరాల ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఎస్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రులు శ్రీ కొన్నం ప్రభాకర్ శ్రీ దామోదర రాజసింహ శ్రీమతి సీతక్క గార్ల చిత్రపటాలకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు జక్కుల మల్లయ్య సమ్మెట సుబ్బరాజు చిట్యాల అమర్నాథ్ రెడ్డి జక్కుల నరేందర్ తేజావత్ రాజా కారింగుల వెంకటేశ్వర్లు మొదల సైదులు తెప్పని ఎలమంద జక్కుల శంబయ్య కంకణాల పుల్లయ్య బొడ్డు గోవిందరావు బెల్లంకొండ శ్రీను పెద్దబ్బాయి కందుల వెంకటేశ్వర్లు ఎస్కే ముస్తఫా గంజి శివ గాంధీ కుమార్ యూసఫ్ రాయల వెంకటేశ్వర్లు పాలకూరి లాలు చనగాని బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కుంభం సొంత నిధులతో బునాదిగాని కాలువలో గుర్రపు డెక్క ఆకు తొలగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో బునాదిగాని కాలువలో జెసిబిల సహాయంతో కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు మరియు కంప చెట్లు చెత్తాచెదారం తొలగిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,జియాపల్లి మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ బద్దం వాసుదేవ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్ చోరీ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)

జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండలంలోని వెంకటాపురంలో ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి చిదురప్ప అంజిరెడ్డి బావి దగ్గర 25 కేవి డిటిఆర్ ట్రాన్స్ఫారంలోని కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు.వారం రోజుల క్రితం కూడా ఇలానే ట్రాన్స్ఫార్మర్ నుంచి కాపర్ వైర్ ను దొంగలించారని రైతులు చెప్పారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం07, ఫిబ్రవరి,2025

## మాదిగలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారు

### ఎస్సి వర్గీకరణ విజయోత్సవ సంబరాల్లో ఆదిలాబాద్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 6.

ఉట్నూర్ మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించిన డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చెంద్రయ్య ముందుగా గ్రామ పెద్దలు మాదిగ కుల పెద్దలతో కలిసి డప్పులతో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , ఎస్సి కార్పొరేషన్ చేర్మెన్ నగరిగిరి ప్రీతం గర్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల కల కాంగ్రెస్ వల్ల సాధ్యం అయిందని దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విషయం లో ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించుకున్న వారు లేరని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కృష్ణ మాదిగ గారి ఉద్యమ కృషికి వర్గీకరణ ఫలితం , రేవంత్ రెడ్డి గారి రాజకీయ జీవతంలో ఆయన ఎదిగిన ప్రతి చోట మాదిగలు ఆయనకు తోడుగా నిలిచారు అందుకు కృతజ్ఞతగా మాదిగల రుణం రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ద్వారా తీర్చేసుకున్నారు అని ఆయన అన్నారు .



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిరుదుల లాజర్ , సామాజిక కార్యకర్త అరకిల్ల అశోక్ ,యువజన కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్ రావ్ , భాస్కర్ , దంతన్ పల్లి గ్రామస్తులుకంపెల్లిరాజ్ కుమార్ , నతరి విజయ్,జిల్లపెల్లి భూమన్న అరకిల్ల లచ్చన్న, మహిళలు సంతోషమ్మ , అమృత, తదితరులు పాల్గొన్నారు

## ఉట్నూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ సి అభ్యర్థి గవ్వల శ్రీకాంత్

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6

ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ మెదక్,కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్పట్టభద్రుల ఎంఎల్ సి అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ ఉట్నూర్ కేంద్రంలో పట్టభద్రుల ఓటర్లతో మాట్లాడుతూ

గత పది పదిహేను సంవత్సరాల నుండి ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి లేక ఉద్యోగాలు లేక కొత్తపరిశ్రమలు ఏర్పాటు చేయక ఉన్న పరిశ్రమలని మూసివేసి పని లేక అనేకమంది పట్టభద్రులైన యువకులు రోడ్లమీద తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది

ఈ మధ్యలో నిజామాబాద్ మెదక్ సిద్దిపేటలో తిండి లేక బక్కసికి ఆకలితో మృతి చెందారు ఎంత దారుణం అంటే భారతదేశంలో తెలంగాణలో ఆకలితో అలమటించుతూ మృతి చెందుతున్నారు అంటే ప్రభుత్వాలు మన ప్రజాప్రతినిధులు కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నటువంటి ప్రభుత్వాలు గతంలో ఎన్నుకోబడిన ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఎంపీలు మన సమస్యలపై శాసనసభలో గానీ రాజ్యసభలో గానీ పార్లమెంట్లో గాని శాసనమండలిలో గాని ఒక్కరోజైనా చర్చించార మీరు ఆలోచించుకోవాలని మీకు ఒకసారి గుర్తు చేస్తున్నాను ఎందుకంటే నేను పట్టబద్రుల ఎమ్మెల్సీగా నిలుచుండడానికి కారణం అనేక



సమస్యల పైన అవగాహన ఉండి నిరంతరం మీ సమస్యను నా సమస్యగా భావించి అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కరించడం జరిగింది పరిష్కారం కోసం ప్రతిరోజు ఎక్కడో ఒక మూలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుంది మరి విద్యావంతులుగా పట్టబద్రులుగా మనం ఆలోచించుకునే శక్తి మనకు ఉన్నాయి చదువు రాని వాళ్ళు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వాళ్ళు వందకో మందుకొ బానిసై ఓట్లు వేసి తర్వాత బాధపడుతున్నము కానీ మనం ఉన్నంత చదువులు చదివి కూడా అదే విధంగా ఓటు వేయాలో మీరు ఆలోచించుకోవాలని ఆలోచించుకొని మొదటి ప్రధాన ఓటు గవ్వల శ్రీకాంత్ కి ఓటేసి గెలిపిస్తే 24 ఇరవై నాలుగు గంటలు పని చేస్తానని ప్రతి సమస్య మీద స్పందిస్తూ అర్ధరాత్రి నా తలుపు తట్టిన తెరిసి మీ సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తానని పరిష్కారం చేయకుంటే కాకుంటే మీ కొరకు నడిరోడ్డు మీద కూర్చోవడానికి అయినా సిద్ధంగా ఉన్నానని మీరు ఆలోచించి మొదటి ప్రాధాన్యత నాకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీ అందరిని కోరుతున్నాను మీ గవ్వల శ్రీకాంత్ మెదక్ కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల అభ్యర్థి మరియు

తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దళిత బహుజన పార్టీల రాష్ట్ర అధ్యక్షులు బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతి బాబు పూలే వారసులు వారి అడుగుజాడలలో నడుస్తూ మీ సమస్య కొరకే నిరంతరం పనిచేస్తానని కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నాను

అదేవిధంగా పట్టభద్రుల మాట్లాడుతూ మీ గెలుపు కొరకు నిరంతరం సోషల్ మీడియాని ఉపయోగిస్తూ ప్రతిఒక్కరికిఅవగాహన కల్పించడం జరుగుతుందని ప్రదీప్ ప్రశాంత్ బాపురావు వంశి నాయక్ కస్తూరి మహేష్ కొత్తపల్లి గంగాధర్ బోర్లకుంట రాజారావు సోయం రమేష్ కుర్సంగా పవన్ కుమార్ ప్రసాద్ సేడ్మకి భీమ్రావు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కి దరఖాస్తు పత్రాలను అందజేసిన ఘట్కేసర్ కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.06)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ఇందిరమ్మ పథకం కింద ఇంటి స్థలం ఉన్న 45మందికి5 లక్షల రూపాయలు మంజూరు చేపియాలని కోరుతూ దరఖాస్తు పత్రాలను మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ కి అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్,కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళముత్యాల్ యాదవ్,ఉపాధ్యక్షుడు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డి గూడెం – దంతూర్ గ్రామాల మధ్య చిన్నేటిపై బ్రిడ్జి నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి-సిపిఎం ఆధ్వర్యంలో బ్రిడ్జి సందర్శన

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (ఫిబ్రవరి.06)

భూదాన్పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం-దంతూర్ గ్రామాల మధ్య చిన్నేరుపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున బ్రిడ్జిని సందర్శించారు.మండల,పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి,దుబ్బాక జగన్ లు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణపు పనుల్లో అలసత్వాన్ని వీడి,త్వరిత గతిన బ్రిడ్జి నిర్మాణపుపనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో



ఏం.మధు,ఎన్.కృష్ణారెడ్డి,వి.మల్లారెడ్డి,బుగ్గలక్ష్మయ్య, యాదిరెడ్డి,లక్ష్మి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా జిల్లా ఆస్పత్రికి స్ఫూటం శాంపిల్స్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జూలూరు ఆరోగ్య ఉప కేంద్రం నుండి క్షయ నిర్మూలనలో భాగంగా ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో గురువారం రోజున డ్రోన్ ద్వారా స్పూటం/కళ్ళే లేదా తేమడ శాంపిల్స్ ను జిల్లా ఆస్పత్రికి పంపించడం జరిగింది.సిఐఎంఆర్ / ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లో భాగంగా డ్రోన్ సేవలు ఇక్కడ ప్రారంభించడం జరిగింది.దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా4రాష్ట్రాలలోఒక్కొక్కకేంద్రంలోఈకార్యక్రమంనుపైలెట్ప్రాజెక్టుకింద నిర్వహించబడుతుందని తెలిపారు.ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు.ఈ సేవలు నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం మండలంలోనిఅన్నిగ్రామాలలోత్వరలోనే అందుబాటులోకి రానున్నయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి యశోద,మండల వైద్యాధికారి శ్రీవాణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ వసంత తో పాటు ఆరోగ్య కార్యకర్తలు నోడల్ పర్సన్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాది పై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: జనవరి 07
:న్యాయవాది పై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ కుమార్ అన్నాడు. గురువారం పట్టణంలోని స్థానిక న్యాయస్థానం ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హనుమకొండ లో న్యాయవాది గంధం శివతో అమర్యాదగా, అనుచితంగా ప్రవర్తించి చేయి చేసుకున్న ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి బృందం తీరుపై మండిపడ్డారు. స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నట్లు వెల్లడించారు.పోలీసులు న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, ఈ చర్యనుతీవ్రంగాఖండిస్తున్నామని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, అంతేకాకుండా ఈ చర్యకు పాల్పడిన సంబంధిత పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.



ఈ నిరసనలో న్యాయవాదులు రాజేశ్వర్ రావు,కొమిరెడ్డి సత్తన్న,భూమా రెడ్డి,నరేందుల సురేందర్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్,ప్రదీప్,నేరెళ్ల రాజేశ్వర్,లక్ష్మీ రాజం, ఉమా రాణి, సంధ్య రాణి,కూడేల్లి అశోక్, తాజోద్దీన్,రెడ్డిమల్ల ప్రకాశం,గణేష్ పాల్గొన్నారు.

## బీసీ కులగణన చారిత్రాత్మకం..

- మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు..
- బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటాం..
- ముఖ్యమంత్రి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

గురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నీలం మధు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీలలో



రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేకపోయారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన ని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెల అందజేత



కొల్చారం, ఫిబ్రవరి 06
( జనసముద్రం న్యూస్ ):-
పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహకారం చేస్తున్న మనసున్న మారాజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ రెడ్డి రఘువీరా రెడ్డి గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని సీతారాం తాండ లో కరంతోట్ సునీత భాయ్ లాల్ సింగ్ కుమార్తె వివాహానికి తనవంతుగా పుస్తెమెట్టలను బహుకరించారు. ఈ పుస్తె మట్టలను భాజపా మండల నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు రామ్ రెడ్డి రఘువీరారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో పేదింటి ఆడపడుచుల వివాహాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఘనపూర్ పంతులు హరీష్ , గిరజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్ , సీతారం తండ బూత్ అధ్యక్షులు అంజి నాయక్ , బిజెపి నాయకులు మంగలి లింగం , సంతోష్ , శివలల్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణంగా బంద్ పాటించిన నర్సాపూర్ ప్రజలు.



మెదక్ జిల్లా ప్రతినిధి,
ఫిబ్రవరి 06( జన సముద్రం న్యూస్):-
ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగాగురువారం నర్సాపూర్ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. దీనికి సంపూర్ణ మద్దతుగా వ్యాపారస్తులు విద్యాసంస్థలు బందు నిర్వహించారు బంధు కార్యక్రమంలో సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిలిపివేయాలి.

ఈడంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాల నల్లవల్లి కొత్తపల్లి నాగిరెడ్డి గూడెం గుమ్మడిదల ప్రజలు అనారోగ్యాలకు గురవుతారు నర్సాపూర్ అడవిలో నుండి వర్షాలు కురిసినప్పుడు కలుషిత నీరు అంతా రాయరావు చెరువు లోకి రావడం జరుగుతుంది. గ్రౌండ్ వాటర్ కూడా కలుషితమై పట్టణ ప్రజలు అనారోగ్యాలకు గురవుతారు 144 సెక్షన్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను భయభ్రాంతులను చేసి అరెస్టులు చేస్తున్నారు అఖిలపక్ష నాయకులను నిర్బంధించడం అనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్లస్ మల్లేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ కౌన్సిలర్లు ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో దొంగతనం

జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 6:
భీమారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కాలనీలో నివాసం ఉంటున్న రంజిత్ ఇంట్లో దొంగతనం జరిగినట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు, ఎస్సై శ్వేత మాట్లాడుతూ భీమారం ఐటీడీఏ కాలనీలో నివాసం ఉంటున్న రంజిత్ కుమార్ జనవరి 31వ తేదీన తన కుమారుడి అక్షరాభ్యాసం కోసం సిద్దిపేట శని గారం సరస్వతి గుడికి వెళ్లడంతో తిరిగి ఈనెల 5వ తారీఖు ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు 50వేల రూపాయలు సుమారుగా 42 వేల రూపాయలు విలువచేసే బంగారం దొంగలు ఎత్తుకు వెళ్లారన్నారు బాధితుడు రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు

## నిర్మాణ పనుల లో నాణ్యత పాటించాలి



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 06:
అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో కొనసాగుతున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ మరియు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జన్నారం మండలంలో శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



జనసముద్రం జన్నారం మండలం ఫిబ్రవరి 6 :
గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని నేడు జన్నారం మండలం శ్రీ నాయి బ్రాహ్మణ నూతన సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా కస్తూరి పూరి చంద్రయ్య అధ్యక్షులుగా దాచకొండ రాజేష్ ప్రధాన కార్యదర్శి కుదురుపాక శంకరయ్య క్యాషియర్ మందనూరి గంగయ్య జాయింట్ సెక్రెటరీ మెట్పల్లి సత్యం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి వెంకటరమణ కస్తుల పూరి నరేందర్ రాచకొండ భూమయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు

# కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ నిజామాబాద్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టి ఎస్ యు టి ఎఫ్ బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ని గెలిపించుకుందాం





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6
ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల, అధ్యాపకుల హక్కుల రక్షణ కోసం కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టిఎస్ యుటిఎఫ్ బలపరిచిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అభ్యర్థి వై.అశోక్ కుమార్ ని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం!

**ఉపాధ్యాయ, అధ్యాపక సోదరీ, సోదరులరా!**

1947 సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్గా ఆవిర్భవించి 1983 నుంచి తెలంగాణ ప్రాంతానికి విస్తరించి, 20146 గీ 6 తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్),2020 ఎక్స,గీ5 టి పి టి ఎఫ్, టి టి ఎఫ్, టి డి టి ఎఫ్, టి పి టి ఎఫ్ గా కొనసాగుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సంస్థాగతంగా, ఉమ్మడి ఉద్యమాల ద్వారా కృషి చేస్తోంది. దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే అభివృద్ధిలో ప్రజలందరి భాగస్వామ్యం ఉండాలి. డా. కొఠారి కమీషన్ 1966లో సిఫార్స్ చేసిన అందరికి నాణ్యమైన ఉచిత విద్యను కామన్ స్కూల్ విధానం ద్వారా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను టిపిటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. 1986లో రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం విద్య ప్రైవేటీకరణకు బీజం వేసింది. ఇవ్వాళ విద్య కార్పొరేటీకరణ చెందింది. ప్రైవేటీకరణ కారణంగా పాఠశాల విద్య, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్, వైద్య, బి.యిడి, డి ఎడ్ కాలేజీల సంఖ్య ప్రభుత్వ కాలేజీల కన్నా మూడింతలు పెరిగిపోయి మొత్తం ఉన్నతవిద్య మార్కెట్ శక్తుల గుప్పిట్లోకి పోయింది. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై విద్యను మార్కెట్ సరుకుగా మారుస్తూ సామాజిక శాస్త్రాలను, సాహిత్యం లాంటి వాటిని నీరుగార్చింది.

పాఠశాల విద్య, కళాశాల విద్య, ఉన్నత విద్య, వృత్తి విద్య, తదితర రంగాల సమస్యల పరిష్కారం నేటి సామాజిక వ్యవస్థతో ముడిపడినదేగాని వేరుకాదు. పాలకవర్గాలు గత ఏడు దశాబ్దాలుగా అవలంబించిన ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయిక, విద్యా విధానాలు నేటి వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకురాలేదు. ఫలితంగా సమాజంలో ఆర్థిక, సాంఘిక అసమానతలు, వర్గ విబేధాలు– విద్వేషాలు, ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వ లక్ష్యాలు నెరవేరలేదు. ప్రజల హక్కులను గౌరవించి, వారి మౌలిక సదుపాయాలైన కూడు, గూడు, గుడ్డ వగైరా తీర్చగల్గేదిగా వ్యవస్థ పరివర్తన చెందలేదు. అందుకు పెట్టుబడిదారీ, భూస్వామ్య, సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్య విధానాలే కారణం. వీటిని ఎదుర్కొని ప్రజాతంత్ర వ్యవస్థను సాధ్యం చెయ్యడానికి ప్రజాతంత్ర విద్యావిధానాన్ని సాధించుకోవడానికి ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా నిలబడాలని టిపిటిఎఫ్ ఆకాంక్షిస్తోంది.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దశాబ్దాల ఉద్యమ ఫలితంగా సాధించుకున్న పెన్షన్ సౌకర్యాన్ని పాలకులు రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం పాలకుల దివాళా కోరుతనానికి నిదర్శనం. మరోవైపు రెండున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించలేక పాలనాపరమైన , ఎం ఈ ఓ, డి వై ఈ ఓ డి ఈ ఒ,పి ఈ ఓ వంటి విద్యాధికారుల పోస్టులు భర్తీ కాక విద్యాపాలన కుంటుపడింది. ఉపాధ్యాయుల సాధారణ సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ కాలంలో తొమ్మిదిన్నర ఏళ్ళలో పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఒక్క ఖాళీ పోస్టు భర్తీ చేయనందున ప్రభుత్వ రంగంలో విద్య సంక్షోభంలో కూరుకుపోయింది. విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని హామీలిచ్చిన పార్టీలు అధికారంలోకి వచ్చాక దాటవేత దొరణిని అవలంబిస్తున్నాయి.

దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. నూతన రాష్ట్రంలో కేజి టూ పీజి వరకు ఉచిత విద్య హామీ ఇవ్వబడింది కానీ నినాదం విధానంగా రూపు దిద్దుకోలేదు. 1003 గురుకులాలకే పరిమితమైన విద్యను కేజి టూ పీజి విద్యగా గత ప్రభుత్వం బుకాయించింది. అంతేగాక వాటిలో కేజి విద్య, పి.జి. విద్య లేదు. నూతన ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం లేదు. బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టి కొంతవరకు మేలు చేసినా, బడ్జెట్ సరిపడా కేటాయించక పోవడం వల్ల విద్యారంగం గాడిల పడడం లేదు. సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. సమస్యల సాధన కొరకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కలిసి వచ్చే ఉపాధ్యాయ సంఘాలతో ఉమ్మడిగా, స్వతంత్రంగా అనేక ఆందోళనలు, ఉద్యమాలు చేస్తోంది. కెజిబివి, యుఆర్ఎస్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీల మరియు సిబ్బందికి వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా చేయడంలో, తెలంగాణ మొదటి పిఆర్సిని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయడంలో, 180 రోజుల ప్రసూతి సెలవులు సాధించడంలో, మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలకు ఏర్పడిన న్యాయపరమైన అటంకాలను అధిగమించి బదిలీలు జరిగేలా చేయడంలో, ఎయిడెడ్ టీచర్లకు సకాలంలో వేతనాలు మంజూరు చేయించడంలో, పాఠశాల విద్యారంగంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల ప్రమోషన్స్, ఆరు సంవత్సరాలుగా జరగని బదిలీలు జరగడానికి, టెట్ వివాదం పరిష్కారానికి ఢిల్లీలో ఎన్.సి.టి.ఇ. అధికారులతో చర్చించి మార్గం సుగమమం చేయడంలో, పండిట్, పి.ఈటి అప్గ్రేడేషన్ విషయంలో టిపిటిఎఫ్ నిర్వహించిన నిరంతర పోరాటాలు విశేషమైనవి. సి.పి.ఎస్. రద్దు కోసం, 317 జి.ఓ. బాధితులందరికీ న్యాయం చేయుటకు, పాఠశాలల మౌళిక సౌకర్యాల కల్పనకు, తెలంగాణ రెండవ పిఆర్సి అమలుకు, పెండింగ్లో ఉన్న డి.ఎ.లు, బిల్లుల విడుదలకు, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు కోసం, కెజిబివి, యుఆర్ఎస్ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు నూతన ఉపాధ్యాయ పోస్టుల మంజూరు, సిఆర్ టి ల వేతనాలు, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు లాంటి సమస్యలను తన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తేగలిగింది. ఉపాధ్యాయుల, అధ్యాపకుల, కాంట్రాక్టు టీచర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయుటకు టిపిటిఎఫ్ సిద్ధంగా ఉంది. చట్టసభలో ప్రాతినిధ్యం వహించే ఉపాధ్యాయ ప్రతినిధులు, ఉపాధ్యాయులు చేసే ఆందోళనలకు మద్దతునిస్తూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ సంక్షేమం పట్ల చట్టసభను వేదికగా ఉపయోగించుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి జరిగేలా చేయాలి. కాని టీచర్ ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అధికార పార్టీ కండువాలు కప్పుకొని పాలకులకు అంటకాగుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను తాకట్టు పెట్టిన పన్నెండున్నరేళ్ళ అనుభవం మన ముందు ఉన్నది.

ఈ నేపథ్యంలో 2025 ఫిబ్రవరి 27న కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గానికి ఎన్నికలు జరుగనున్నాయి. కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి టిపిటిఎఫ్ అభ్యర్థిగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు వై.అశోక్ కుమార్ ని ప్రకటించింది. 1987 నుండి ఏపిటిఎఫ్ లో చురుకైన పాత్ర పోషిస్తూ, తెలంగాణ ఉద్యమంలో మెదక్ జిల్లా రాజకీయ పశ్చిమ జేఏసి చైర్మన్ గా, 2019 నుండి రెండు పర్యాయాలు టిపిటిఎఫ్ కు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ సెప్టెంబర్ 2024లో ఉద్యోగ విరమణ పొందినారు. వీరి మొత్తం సర్వీసులో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, విద్యారంగ సంక్షేమానికి కృషి చేసినారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా అనేక సామాజిక సంస్థలలో పనిచేశారు. విద్యా పరిరక్షణ కమిటీ, తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జేఏసి లాంటి సంస్థలతో కలిసి పనిచేశారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై శాసన మండలిలో నిర్భయంగాను, నిర్ద్వంద్వంగాను ఉపాధ్యాయ ఉద్యమ వాణిని వినిపించడానికి, ప్రభుత్వాన్ని కదలించేలా కృషి చేయడానికి రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ, అధ్యాపక, లెక్చరర్ సంఘాలు బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి వై.అశోక్ కుమార్ కు మద్దతునివ్వాలని, ఆర్థిక, హార్థిక సహకారాన్ని అందించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు టిపిటిఎఫ్ విజ్ఞప్తి చేస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు**
**- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు**

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి6: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రం లో నీ ఎస్ ఏం ఆర్ గార్డెన్ లో ఎల్కతుర్తి మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.

. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డిజేఎఫ్ సభ్యులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి

**- యూనియన్ ఒత్తిళ్లకు లొంగి జర్నలిస్టుల పై అక్రమ కేసులు బనాయించిన సుబేదారి పోలీసులు**
**- మీడియా కవరేజ్ కి వెళ్ళిన ఎన్ఎస్ టీవీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్ పై దురుసుగా ప్రవర్తించిన ప్రెస్ క్లబ్ కోశాధికారి**


Phone No.
RENCE : Balasamudram Press club
F.I.R. No: 653/2024.
Section of Law 329(4), 292, 351(2) r/w 3(5) BNS
Date & Time of Occurrence 05-11-2024 at 1100hrs.
Date & Time of Repot 06-11-2024 1730hours
Property Lost
Property Recovered

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి6: వరంగల్ జిల్లా జర్నలిస్టుల పై యూనియన్ ఒత్తిళ్లకు లొంగి అక్రమ కేసులు బనాయించిన సుబేదారి పోలీసులు, హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో నవంబర్ 4న జరిగిన 1969 తెలంగాణ ఉద్యమకారులు వారి సమస్యలపై ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మీడియా కవరేజ్ కి వెళ్ళిన ఎన్ఎస్ టీవీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్ పై దురుసుగా ప్రవర్తించిన ప్రెస్ క్లబ్ కోశాధికారి మరుసటి రోజు చర్చల పేరుతో పిలిచి తప్పుడు కేసులు బనాయించిన ప్రెస్ క్లబ్ యజమాన్యం. డీజేఎఫ్ సభ్యులు ప్రెస్ క్లబ్ యాజమాన్యంపై సుబేదారిలో దరఖాస్తు ఇవ్వగా దానిపై స్పందించని పోలీసులు? ఇరువైపులా న్యాయం చేయవలసిన పోలీసులు ఏకపక్ష వ్యవహరించడం,ఒక వర్గానికి పత్తాసు పలకడం సమంజసమేనా? డిజేఎఫ్ సభ్యులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, ప్రెస్ క్లబ్ యాజమాన్య పై కేసు నమోదు చేయాలని లేనిచో దీని పైన ఉమ్మడి వరంగల్ జిల్లా డీజేఎఫ్ న్యాయ పోరాటానికి సిద్ధమవుతుందన్నారు.

# వేలాదిమంది మహిళలు,యువతులచే మార్కండేశ్వరునికి సహస్ర ఘటాభిషేకం మారుమోగిన ఓం నమశ్శివాయ



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.06)
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లిలో జరుగుచున్న శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజున మార్కండేశ్వర స్వామికి వేలాదిమంది మహిళలు,యువతులచే సహస్ర ఘటాభిషేకం చేయబడింది.స్థానిక పెద్ద చెరువు/వినోబా ఆశ్రమం నుండి మహిళలు,యువతులు
బిందెలలో,సర్వలలో నీళ్లను ఎత్తు కొని ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలో స్వామివారి చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి సహస్ర ఘటాభిషేకం చేశారు.దీంతో ఆలయంఆలయ ప్రాంగణం భక్తులతో క్రిక్కిరిసిపోయింది.

# సకాలంలో పనులు పూర్తి చేయాలి





జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 6:
ఉపాధి హామీ పథకంలో భీమారం, పోలంపల్లి గ్రామాల్లో చేపట్టిన క్యాటిల్ షెడ్, అజోల్ల, గోట్ షెడ్, ఆర్క పెల్లి ప్రాథమిక పాఠశాల లో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ ను పనులను గురువారం రోజున మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి కిషన్ పరిశీలించారు, మంచిర్యాల జిల్లాగ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పనులను చేపట్టిన పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు, వారి వెంట మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ జీనత్, ఉపాధి హామీ ఈసీ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 6:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోచేపట్టినపశువుల పాకల నిర్మాణాన్ని గురువారం రోజున మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ సందర్శించారు, మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులు పశువుల కోసం పాకల నిర్మాణం చేసుకోవాలని దానికి ఉపాధి హామీ పథకం నుండి యూనిట్ కు 85000 ప్రభుత్వం మంజూరు చేస్తుందని పోలంపల్లి గ్రామంలో పశువుల పాకలు నిర్మించుకున్న రైతులు దుర్గమ్మ అశోక్, తాంద్ర రామయ్య, నక్క రమేష్ ను అభినందించారు ప్రజలు రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు, వారి వెంట మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో జీనత్, ఈసీ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శరత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నక్క రాజన్న పాల్గొన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బావిదొడ్డి నాగేశ్వర్ నియామకం



జనసముద్రం న్యూస్(ఫిబ్రవరి7)కంగ్టి ప్రతినిధి:–సంగారెడ్డి జిల్లా
నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి బి సర్వేందర్ వారి ఆదేశానుసారంగా గురువారం రోజున
నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ,డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్,వైస్ చైర్మన్ వై పందరి లు సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలానికి చెందిన బావి దొడ్డి నాగేశ్వర్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గతంలో అంబేద్కర్ పూలే సేవ సమితి సంఘం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసినందుకు మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బావి దొడ్డి నాగేశ్వర్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్,
వైస్ చైర్మన్ వై పండరీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బావి దొడ్డి నాగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్

**- వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన.పొన్నం యువసేన**
**- పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్.**



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి6:
హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం లోని కేశపూర్ గ్రామంలో మరణించినటువంటి ఈరా ఏసుదాసు పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మరణించినటువంటి ఈరా ఏసుదాసు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని వారి కుటుంబానికి పొన్నం యువసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేశపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్ గడిపి నాగరాజు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.